WWW.DIGITAL.KERATAM.N https://digital.keratam.in/

కెరటం

బుధవారం, 16 నవంబర్ 2022 పేజీలు : 08

భావి భారత నిర్మాతలు మీరే

- పుస్తక పఠనంతో విద్యార్థులకు చక్కటి జ్ఞానం
- జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

భావి భారతానికి నిర్మాతలు విద్యార్థులే అని జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాసరావు అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రెండో రోజు మంగళవారం స్థానిక జిల్లా గ్రంథాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తరగతి గదులలో నుండే మేధావులు పుట్టుకొస్తారని, విద్యార్థులు పుస్తకాలు చదవడం మరింతగా అలవాటు చేసుకుంటే జ్ఞానాన్ని సొంతం చేసుకోవచ్చని చెప్పారు. చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఒక మంచి పుస్తకాన్ని చదవటం మాత్రం మర్చిపోకు అని మేధావులు చెప్పారని, పుస్తకాలు చదువవడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులలో సృజనాత్మకను వెలికి తీసేందుకు గాను చిత్రలేఖన పోటీని నిర్వహించారు. గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, జిల్లా కార్యదర్శి ఏ.మంజువాణి, సిబ్బంది ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 120 మందికి పైగా చిన్నారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని అందమైన చిత్రాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు. యం.నవీన్ కుమార్, డి.వరలక్ష్మీ దేవి, జి.మణిమృథుల, కే.మధుబాబు, గ్రంథా లయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసిన

హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు

- కొత్తగూడెంలో వైద్య కళాశాల ప్రారంభించడం పై కృతజ్ఞతా వందనాలు
- నిండు మనసుతో ఆశీర్వదించిన సీఎం కేసీఆర్

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు మంగళవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తూ... సామాన్యులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకు వస్తూ ఒకేసారి రాష్ట్రంలో ఎనిమిది జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభించడం చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని కొనియాడారు. ముఖ్యంగా ముప్పై ఏళ్ళక్రితం కొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతానికి చెందిన తాను వైద్య విద్య చదువుకోవడానికి 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైద్రా బాద్ రావడానికి అనేక వ్యయ ప్రయాసలు ఎదుర్కోవాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాదించుకున్న కారణంగానే ఆరోగ్య తెలంగాణ దిశగా ముందుకు సాగడం సాధ్యపడిందని తెలిపారు. మారుమూల గిరిజన యువత అధికంగా నివాసముండే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆధునిక హంగులతో కార్పొరేట్ వైద్య కళాశాలకు ధీటుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతిపితగా సుపరిపాలన తో చరిత్ర సృష్టిస్తున్న సీఎం కేసీఆర్‌కి పుష్పగుచ్చం అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. తెలంగాణాలో ప్రజారోగ్యం మెరుగుపరిచేందుకు ప్రభుత్వ ప్రతినిధిగా హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు చేస్తున్న కృషిని అభినందిస్తూ మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు మనసుతో ఆశీర్వదించారు.

THE NEXT BIG THING
BIG TV
LIVE NEWS 24/7
India's 1st
Telugu News Channel
Streaming OTT Platform
AVAILABLE ON
Google Play
App Store
YouTube
SAMSUNG
LG
firetv

దిగ్విజయంగా దివ్యాంగ సంకల్ప దీక్ష

- దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి
- దివ్యాంగ సంక్షేమం భిక్ష కాదు అది వారి హక్కు
- తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం సతీష్ గుండపునేని

తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం
దివ్యాంగ సంకల్ప దీక్ష

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

విద్య, వైద్యం ఉద్యోగ ఉపాధులో మరియు దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల అధికారులు, ప్రజాప్రతినిధులు పరిష్కరించాలని తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపాన నిర్వహించిన దివ్యాంగ సంకల్ప దీక్ష(నిరాహార దీక్ష) దిగ్విజయంగా ముగిసింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద దీక్ష చేపట్టారు, ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలు సామాజిక కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, ఆసరా పింఛను ప్రతి నెల ఐదో తారీకు లోపు అందించాలని, దివ్యంగుల సంక్షేమ శాఖను ప్రత్యేకంగా కేటాయించాలని, దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, దివ్యాంగులు స్వయం ఉపాధికై లోన్లను మంజూరు చేయాలని, అన్ని ప్రభుత్వ ప్రైవేటు భవనాలలో దివ్యాంగులకు రాంపులను మరుగు దొడ్లను ఏర్పాటు చేయాలని, దివ్యాంగ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, దివ్యాంగులు అభ్యున్నతికి దివ్యాంగ బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని, దివ్యాంగులకు 35 కేజీల అంత్యోదయ కార్డు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, స్వాతంత్రం వచ్చి దాదాపు 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ దివ్యాంగులు కనీస అవసరాల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి కలిపించిన పాలకులు సిగ్గుపడాలని అన్నారు. ఈ దీక్షకు సిపిఎం నాయకులు మాజీ ఎంపీ మీడియం బాబురావు, టిపిసిసి సభ్యులు పోట్ల నాగేశ్వరావు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, టిపిసిసి సభ్యులు ఎడవెల్లి కృష్ణ, బాలశౌరి, బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ పాషా, జన సమితి నాయకులు మల్లెల విశ్వనాథం, జనసేన నవతన్ కుమార్, తెలంగాణ రక్షణ సమితి నాయకులు నరాల సత్యనారాయణ బాలశౌరి, తుడుం దెబ్బ నాయకులు, మైనార్టీ జేఏసీ నాయ కులు, సమాచారక్షణ చట్టం సభ్యులు, రమేష్ నాయక్, లగడపాటి రమేష్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనేరు సత్యనారాయణ, నిరంజన్, మాల మహానాడు కూరపాటి రవీందర్, ప్రేమ్ మల్లెల ఉషారాణి, గడ్డం రాజశేఖర్, భూక్య రమేష్, అనిల్, వీరబాబు, తదితరులు మద్దతుగా నిలిచారు.

దివ్యాంగ సంకల్ప దీక్ష

దివ్యాంగ సంకల్ప దీక్షకు బీజేపీ మద్దతు

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టీవీపీఎస్) వారు నిర్వహించిన దివ్యాంగ సంకల్ప దీక్షా శిబిరాన్ని కొత్తగూడెం భాజపా నాయకులు సందర్శించి తమ సంఘీభావం తెలపడంతో పాటు ఆ పార్టీ అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భగా కిసాన్ మోర్చ అధ్యక్షులు కోనేరు నాగేశ్వరరావు ప్రసంగిస్తూ దివ్యంగుల సమస్యల పరిష్కారం కోసం ఈ అసెంబ్లీ సమావేశాల్లో భాజాపా ఫ్లోర్ లీడర్ ద్వారా చర్చ జరిపేవిధంగా ప్రయత్నం చేస్థామని హామీనిచ్చారు. అదేవిధంగా కొత్తగూడెం పార్లమెంటరీ నియోజకవర్గ కో - కన్వీనర్ పి నిరంజన్ రావు ప్రసం గిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ ఇప్పటికే చొరవ తీసుకుని దివ్యాంగుల సౌకర్యార్థం కొత్తగూడెం జిల్లా కోర్టుల సముదాయంలో రాంప్ నిర్మాణం చేయించారని తెలియచేశారు. దీవ్యంగుల హేతుబద్ధమైన కోరికలను, దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్ర్యమానికి భాజపా లక్ష్మీదేవి పల్లి మండలాద్యక్షులు రవీందర్, బి జె వై ఏం రాష్ట్ర నాయకులు ప్రదీప్, భాజపా పట్టణ కార్యదర్శి గొడుగు శ్రీధర్, మాచర్ల ప్రవీణ్, కిరణ్, గడ్డం శ్రీనివాస్, మరియూ వివిధ స్థాయిల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

దివ్యాంగ సంకల్ప దీక్షకు ఎడవల్లి సంఘీభావం

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం నియోజకవర్గం సూపర్ బజార్ సెంటర్ నందు తెలంగాణ విభిన్న ప్రతిభవంతుల సంఘం గుండపనేని సతీష్ ఆధ్వర్యంలో దివ్యంగ సంకల్ప దీక్షకు టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి మాట్లాడుతూ వారి డిమాండ్స్ తక్షణమే పూర్తి చేయాలని తెలిపారు. వాటిలో ముఖ్యంగా జిల్లాలోని సింగరేణి, నవభారత్ ఐటీసీ తదితర కంపినిలలో దివ్యంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం స్థానిక నిరుద్యోగ దివ్యాంగులకు 5శాతం ఉద్యోగం అవకాశం కల్పించాలని, అన్ని రకాల దివ్యాంగులు చదువుకునే విధంగా దివ్యాంగులకి ప్రత్యేక పాఠశాల జిల్లాలో ఏర్పట్ చేయాలని, జిల్లాలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో 5శాతం దివ్యాంగులకు కేటాయిన్చాలని, ఆసరా పించిన్ ప్రతి నెల 5 తేదీ నాడు బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేయాలని, దివ్యాంగులకు ప్రత్యేక సంక్షేమ శాఖను ఏర్పట్ చేయాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న దివ్యాంగ బ్యాక్ లాక్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి, మానసిక దివ్యాంగుల కోసం జిల్లాలో ప్రత్యేక హాస్టళ్లు ఏర్పట్ చేయాలి, ఇలా మరి కొన్ని డిమాండ్లకు ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్త గూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంథొటి పాల్, లక్మిదేవిపల్లి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి, కొలిపాక సత్యనారాయణ, పెద్దమల్లు నాగేశ్వరరావు, మహ్మద్ ఫక్రుద్దీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడెం సిగలో మరో నగ..

- మెడికల్ కళాశాలను ప్రారంభించిన సీఎం కేసీఆర్
- వనమా నాయకత్వంలో అంబరాన్నంటిన సంబరాలు
- ఇక కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ తరగతుల ప్రారంభం
- ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే వనమా చిత్రపటానికి క్షీరాభిషేకం
- టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేసిన కొత్తగూడెం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

GOVERNMENT OF TELANGANA
GOVERNMENT MEDICAL COLLEGE
BHADRADRI KOTHAGUDEM

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం సిగలో మరో మణిహారం వచ్చి చేరింది. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 మెడికల్ కళాశాలలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు విర్చ్యువల్‌గా ప్రారంభించారు. దీనిలో భాగంగా కొత్తగూడెం మెడికల్ కళాశాలను సైతం లాంఛనంగా ప్రారంభించారు. గూడెం జిల్లా వాసులకు ఎంబీబీఎస్ చేసే సౌలభ్యం మరింత చేరువ కానున్నది. కాగా ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా మార్చ్యువల్ పద్ధతిలో కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే వనమా చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేవనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నూనతంగా 8 మెడికల్ కళాశాలలు ప్రారంభించుకోవడం శుభపరిణామన్నారు. కొత్త గూడెం నియోజకవర్గ శాసనసభ్యునిగా తన హాయంలో మెడికల్ కళాశాల రావడం... వచ్చిన అనతికాలంలోనే నిర్మాణం సైతం పూర్తి చేసుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ప్రారంభిచుకోవడం ఎంతో అదృష్టమన్నారు. కొత్తగూడెం జిల్లా వాసులు ఎంబీబీఎస్ విద్యను సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోకుండా మన ప్రాంతంలోనే చదువుకుని ఇక్కడి ఏజెన్సీ ప్రజలకు తమ వంతుగా చేయూత అందించే సువర్ణ అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కోత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపిలు బుక్య సోనా, బాదావత్ శాంతి, నాయకులు కాసుల వెంకట్, ఎం.ఏ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ మహిపతి రామలింగం, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, దిశా కమిటీ సభ్యులు పరంజ్యోతి రావు, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, రుకుమెందర బండారి, పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్, పల్లపు లక్ష్మణ్, కోఆప్షన్ సభ్యులు కనుకుంట్ల పార్వతి, జక్కుల సుందర్, ఆరిఫ్ ఖాన్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఉమర్,డైరెక్టర్లు కాల్వ ప్రకాష్, శేషాద్రి వినోద్, 22వ వార్డు యాకూబ్, జాని, దాసరి నాగేశ్వరరావు, కయిమ్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

BHADRADRI KOTHAGUDEM

క్రీడలు స్నేహభావం పెంచుతాయి

- కె.బసవయ్య. జీఎం(పర్సనల్). వెల్ఫేర్ అండ్ ఆర్.సి
- సింగరేణి ఉద్యోగుల కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
పెనీ లెవెల్ కబడ్డి & బాల్ బ్యాడ్మింటన్ టోర్నమె - 2022
అతిథి: శ్రీ కె.బసవయ్య గారు,
తేది:15-11-2 నుండి 16-11- 2
స్థలం:

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

కార్పొరేట్ ఏరియా కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆద్వర్యంలో అట్టహాసంగా 11 ఏరియాల నుండి 06 జట్లు పాల్గొన్న కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కే.బసవయ్య జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్.సి పాల్గొని క్రీడా పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా కే.బసవయ్య ప్రారంభ ఉపన్యాసంలో, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో పాటు, స్నేహభావం పెంచుతాయని, ఉద్యోగులు క్రీడలను క్రమశిక్షణతో సాధన చేసి కోల్ ఇండియా స్థాయిలో పథకాలు సాదించి మన సింగరేణి సంస్థ ఘనతను దేశ వ్యాప్తముగా మారుమ్రోగేలా చేయాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. మంగళవారం జరిగిన కంపెనీ స్థాయి కబడ్డీ విభాగంలో బీపిఏ అండ్ ఏంఏం జట్టుతో కేజీఎం అండ్ కార్పొరేట్ జట్టు తలపడగా 58-38 పాయింట్లతో బీపిఏ అండ్ ఏంఏం జట్టు విజయం సాదించింది. ఆర్‌జి-1 అండ్ 2, ఆర్‌జి - 3 అండ్ బీహెచ్‌పీఎల్ జట్ల మధ్య జరిగిన మరియొక పోటీలో 56-31 పాయింట్లతో ఆర్‌జి-1 అండ్ 2 జట్టువిజయం సాదించింది. అదే విదముగా బాల్ బాడ్మింటన్ విభాగములో ఎస్ఆర్‌పి జట్టుతో ఇల్లందు అండ్ మణుగూరు జట్టు తలపడగా ఎస్ఆర్‌పి జట్టు విజయం సాదించింది. ఆర్‌జి - 1, అండ్ 2, జట్టు, బీపీఏ అండ్ ఎంఎం జట్ల మధ్య నిర్వహించిన బాల్ బాడ్మింటన్ పోటీలో బీపీఏ అండ్ ఎంఎం జట్టు విజయం సాదించింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా ఏ.కుమార రెడ్డి, జీఎం(పర్సనల్). ఈఈ అండ్ సీఎస్ఆర్, కెశ్రీనివాసరావు డీజీఎం (పర్సనల్) వెల్ఫేర్, కార్పొరేట్ సీఎంఓఏఐ అధ్యక్షులు ఎంఆర్‌జికే. మూర్తి, కార్పొరేట్ టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.సోమిరెడ్డి, బి.గట్టుస్వామి, సీనియర్ పీవో స్పోర్ట్స్ ఆఫీసర్, స్పోర్ట్స్ సూపర్వైజర్లు సుందర్ రాజ్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్లు పోస్ నెట్, జాన్‌వెస్లీ, అశోక్ మొదలగు వారు పాల్గొన్నారు.

దళితబంధు దళితులకు కరువాయే

- ◆ అర్హులైన ప్రతి ఒక్క దళితులకు దళిత బంధు అమలు చేయాలి
- ◆ దళితులకు నాయ్యం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతాం
- ◆ విలేకరుల సమావేశంలో టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

దళితబంధు దళితులకు కరువయ్యిందని, అర్హులైన ప్రతి ఒక్క దళితులకు దళిత బంధు అమలు చేయాలని, దళితులకు నాయ్యం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామని టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తీలో గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ దళిత బంధు అర్హులైన ఏ దళితుడికి చెందడం లేదని, ఒక వేళ చెందినా పర్సెంటేజ్ తీసుకోవాల్సిందేనని, లబ్ధిదారులకు చేరేది నాలుగు లేదా అయిదు శాతం పర్సెంటేజ్ మాత్రమే అందుతుందని విమర్శించారు. దళిత బంధు లబ్ధిదారులంతా అనర్హులను, ఆర్థికంగా బలంగా, ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్న కుటుంబాలకు పరిమితం అవుతుందని, దళారులు కొంతమంది గ్రూపులుగా ఏర్పరచుకొని ఒక యూనిట్‌కి మూడు నుండి నాలుగు లక్షల రూపాయలు అందుకున్న సంగతి అందరికీ తెలుసునని, లబ్ధిదారుల చేతులకు కనీసం అయిదు లక్షలు రూపాయలు కూడా చేరడం లేదని తెలిపారు. దీనిలో దళితులు కాకుండా మిగిలిన అగ్ర కులాలను బినామిలుగా ఏర్పరచుకొని వారికి యాభై వేల నుండి ఒక లక్ష రూపాయలు మధ్య ఇచ్చి పూర్తిగా వారే లబ్ది పొందుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు కేవలం అధికార యంఎల్ఏలకు మాత్రమే లబ్దిచేసుకుని రాబోవు ఎన్నికలకు డబ్బు కూడ బెట్టుకొనుటకు తప్ప దేనికి ఉపయోగం లేద న్నారు. దళారులు, బ్రోకర్లపై సి.బి.సి.ఐ.డి, ఏ.సి.బి దర్యాప్తు చేపట్టాలని, నిజమైన దళితులకు దళితబంధు వర్తించేలా చేయాలని, ఈ కార్యక్రమ ములో భాగంగా హైదరాబాద్ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో కలిసి చీఫ్ సెక్రెటరీ,ప్రిన్సిపల్ సెక్రెటరీకు కలిసి కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలు కోసం వివరించడం జరుగుతుంది అని టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, లక్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచు పల్లి మండల అధ్యక్షులు అంథొటి పాల్, పాల్వంచ మండల అధ్యక్షులు గద్దల రమేష్, లక్మీదేవిపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, లీగల్ సెల్ నాయకులు అరకల కరుణాకర్, సీనియర్ నాయ కులు సుబ్బారెడ్డి, ఏ.బి చారి, వేలేటి వెంకటే శ్వర్లు, నాగేశ్వరరావు, కొలిపాక సత్యనారాయణ, ఫైజుద్దీన్, యం.డి ఫక్రుద్దీన్, సద్దాం హుస్సేన్, అజహర్, అజరయ్య,భూక్య శ్రీనివాస్, పవన్, మాగం నరేష్, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ స్టార్ కృష్ణకి ఘన నివాళి!

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

తెలుగు సినీ ప్రపంచంలో నాటి తరం నుండి నేటి తరం వరకు మంచి మనసున్న మానవతా మూర్తిగా వివాదాలకు అతీతుడుగా ఎదుటివారిని నొప్పించకుండా తన స్వలాభం చూసుకోకుండా ఇతరుల మేలు కోసం ఆలోచించే వ్యక్తిగా ధైర్య సాహసాలకు పెట్టింది పేరుగా తెలుగు సినీ రంగంలో ఎన్నెన్నో నూతనమైన ప్రయోగాలు సంస్కరణలు తీసుకొచ్చి శభాష్ అనిపిం చుకొని కోట్లాదిమంది అభిమానుల హృదయాలలో స్థిర స్థానాన్ని సంపాదించి సూపర్ స్టార్ గా వెలుగొందిన దివంగత ఘట్టమనేని కృష్ణ గారు తెలుగు సినీ ప్రపంచానికే స్ఫూర్తిదాయ కులు మార్గదర్శకులు అని అభ్యుదయ కళా సేవా సమితి జిల్లా అధ్యక్షులు, కవి, సినీగీత రచయిత, గాయకులు, సమాజసేవకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. బుధవారం తెల్లవారుజామున హైదరాబాదులోని కాంటినెంటల్ హాస్పిటల్లో హృద్రో గంతో అకాల మరణం చెందిన తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ స్థానాన్ని పొందిన వెటరన్ సూపర్ స్టార్ దివంగత ఘట్టమనేని కృష్ణ అకాల మృతికి సంతాప సూచకంగా అభ్యుదయ కళా సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో బుధవారం సాయంత్రం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల సంఘ కార్యాలయంలో దివంగత కృష్ణ నిలువెత్తు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కళాకారులందరూ ఆయన ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రిన్స్ మహేష్ బాబుకు వారి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ తేనె మనసులు సినిమాతో వెండితెర అరంగేట్రం చేసి ఇటీవల శ్రీశ్రీ సినిమాతో దాదాపు 350 పైగా ఎన్నో అద్భుతమైన చిత్రాలలో ఎన్నో అద్భుతమైన పాటలను ఎన్నో వెరైటీ పాత్రలలో అద్భుతమైన నటనను ప్రదర్శించి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకున్న దివంగత సూపర్ స్టార్ కృష్ణ తెలుగు సినీ పరిశ్రమలో ఎన్నో నూతన ప్రయోగాలకు నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

తేనె మనసులు గూడచారి నెంబర్ వన్ అల్లూరి సీతారామరాజు మోసగాళ్లకు మోసగాడు పండంటి కాపురం బంగారు భూమి అగ్నిపర్వతం మండే గుండెలు ముందడుగు సింహాసనం ఈనాడు పచ్చని సంసారం ఇంద్రధనస్సు లాంటి ఎన్నో అద్భుతమైన చిత్రాలు కృష్ణ నట జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తాను రామరాజ్యంలో భీమరాజు షూటింగ్ లోను, పద్మాలయ స్టూడియోస్ లోను రెండుసార్లు కలిసి వారితో స్వయంగా మాట్లాడిన అనుభూతులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

నిర్మాతల హీరోగా పేరు పొందిన స్వర్గీయ కృష్ణ కొందరు నిర్మాతలు డబ్బులు ఎగ్గొట్టిన బాధపడేవాడు కాదని ఒకవేళ ఏదైనా తన సినిమా ఫ్లాప్ అయ్యి నష్టాలు తీసుకొచ్చినప్పుడు తన రెమ్యూనరేషన్ తిరిగి ఇచ్చేవాడని ఒక సంవత్సరానికి 19 సినిమాలు కూడా నటించిన రికార్డు తనకు ఉందని, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు తో విభేదించి ధైర్యంతో పోటీ తత్వంతో చిత్రాలను నిర్మించి శభాష్ కనిపించుకున్న ఘనత కేవలం నటశేఖర కృష్ణ కే దక్కిందని కొనియాడారు. రాజకీయాల్లో కూడా ప్రవేశించి లోక్‌సభ సభ్యులు గా గెలిచి అటు రాజకీయవేత్తగా సమాజ సేవకుడిగా మంచి నటుడిగా నిర్మాతగా దర్శకుడిగా పద్మాలయ స్టూడియో అధినేతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా దివంగత కృష్ణ అందించిన విశిష్ట సేవలు చిరస్మరణీ యమని ఆచార్య డాక్టర్ మద్దెల ప్రశంసించారు. భవిష్యత్తులో తప్పకుండా తమ సంస్థ తరపున దివంగత కృష్ణ చిత్రాల ప్రత్యేక గీతాల సంగీత విభావరిని తప్పకుండా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ నివాళి కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, సంఘ ఉపాధ్యక్షులు సినీ నటులు తాందూర్ ధనరాజు, సంఘ గౌరవాధ్యక్షులు, సినీ గాయకులు కలవల రామదాసు, గౌరవ సలహాదారులు మంద హనుమంతు, కమిటీ సభ్యులు మోహన్ రావు, స్టీవెన్ లాజరస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగ సంకల్ప దీక్ష ప్రారంభించిన టిపిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్సీ పొట్ల

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సూపర్ బజార్ నందు రైల్వే స్టేషన్ దగ్గర తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ సంకల్ప దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన టిపిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దివ్యాంగులకు రావాల్సిన కార్పోరేషన్ నిధులను పక్కదారి పట్టించారు వారికి కల్పించిన ప్రత్యేక చట్టాన్ని అమలు చేయడం లేదని అన్నారు.రాబోయే రోజుల్లో దివ్యాంగులు చేసే పోరాటంలో అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని నిలదిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఎస్సీ సెల్ కన్వీనర్ జె బాలశౌరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, సీనియర్ న్యాయవాది యల్లంకి వెంకటేశ్వరరావు, మైనారిటీ సెల్ నాయకులు గౌస్, అల్లాడి నరసింహ రావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్, స్టీవెన్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు షబానా, విద్యార్థి సంఘం నాయకుడు అజ్మీరా సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీవో విస్తృత పర్యటన

ఓకే రోజు 15 గ్రామ పంచాయతీల సందర్శన

శామ్, నవంబర్15(కెరటం ప్రతినిధి)

పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి సూచనల మేరకు మండలంలోని గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డులలో సగ్రిగేషన్ పనులు, ఇంటి పనుల వసూలు, గ్రామపంచాయతీ ద్వారా చేపడుతున్నటువంటి కార్యక్రమాలను మండల పంచాయతీ అధికారి బత్తెన శ్రీనివాసరావు 15 గ్రామ పంచాయతీ సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా కొన్ని గ్రామ పంచాయతీ లలో నిదానంగా పనులు నడుస్తున్నాయని వేగవంతం చేయాలని ప్రతిరోజు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సెక్రికేషన్ మరియు పారిశుధ్య కార్యక్రమాలతో పాటు కంపోస్ట్ ఎరువు తయారీ చేయాలని పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు ఇంటిపన్న వస్తువులు ఈనెల చివరికి 100% వసూలు చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజు, జైపాల్ రెడ్డి, సాంబశివరావు, నారాయణ, అరుణ్, నాగిని, సంధ్య తదితరులు పాల్గొన్నారు.